RNI:TS-28-0030298

తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 263 ఆదివారం, అక్టోబర్ 11, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

మోదీజీ ఎంతమంది పోలీసులనైనా తెచ్చుకోండి-

మేం వెనక్కి తగ్గబోం



న్యూఢిల్లీ:దిల్లీ సీజేపీ ఆందోళనల నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. మోదీ, ఆర్ఎస్ఎస్‌పై తాను పదేళ్ల కుపైగా పోరాడుతున్నట్లు తెలిపారు. వారి అసలైన లక్షణం పిరికితనమంటూ ఆరోపించారు. గత 15 ఏళ్లలో దేశానికి ఏం జరిగిందో, అది మళ్లీ జరగనివ్వమని స్పష్టం చేశారు. రాజ్యాంగంపై దాడి చేసిన ఈ పాలకులను దించి తీరుతామని పునరుద్ఘాటించారు.

"మోదీ గారూ మీకు నచ్చినట్లు చేయండి. పోలీసులందరినీ రంగంలోకి దించండి. 10 వేలు, 20 వేలు, 50 వేలు మీకు ఎంతమంది కావాలంటే అంతమందిని రప్పించండి. నాయకులు, యువకులు అందరినీ అరెస్టు చేయండి. మేము మిమ్మల్ని చుట్టుముట్టాం, వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. యువతా మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉంది. నిరసనలను కొనసాగించండి'" అని పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో వీడియో రిలీజ్ చేశారు. మోదీ, అమిత్‌షా, మోహన్‌భాగవత్, జ్ఞానేశ్‌కుమార్, అజిత్ ధోబాల్ విలన్లు అంటూ ఎద్దేవా చేశారు.

విద్యుత్ సమస్య ఉంది పొదుపుగా వాడుకోండి

- ఎల్‌నినో పరిస్థితులపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు.
- ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.



హైదరాబాద్ :విద్యుత్ సమస్య తీవ్రతరమయ్యే ప్రమాదం పొంచి ఉందన్న సీఎం రేవంత్ రెడ్డి అందుబాటులో ఉన్న విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులపై సీఎస్, సీఎంవో ఉన్నతాధికారులతో సీఎం సమీక్షించారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సమీక్షలో నరేందర్‌రెడ్డి, రామకృష్ణారావు, సీఎస్ సంజయ్ జాజు, డీజీపీ ఆనంద్ పాల్గొన్నారు.విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి ఎల్‌నినో వల్ల భవిష్యత్‌లో తీవ్ర సంక్షోభం ఎదుర్కోవాల్సి ఉందని, వచ్చే జూన్ వరకు సాగు, తాగు నీరు, వ్యవసాయం, విద్యుత్ సమస్యలపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులకు ఆదేశించారు. విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. మార్కెట్‌లో విద్యుత్ అందుబాటులో లేదని, ఉత్పత్తి అవుతున్న కరెంట్?ను పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యుత్ ఆధారిత పనులను తాత్కాలికంగా వాయిదా వేస్తే మంచిదని సూచించారు.చుక్క నీరు కూడా వృధా కాకూడదు ప్రతీ కార్యాచరణలో ప్రజలను భాగస్వాములను చేయాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎల్‌నినో ప్రభావంపై , సినిమా, మీడియా, వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. నీటి సమస్య తీవ్రతరం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, చుక్క నీరు కూడా వృధా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

ఏపీలో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్



అమరావతి:ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో అవగా హన కల్పించాలని ముఖ్యమంత్రి చం ద్రబాబు సూచిం చారు. రాష్ట్ర సచివా లయంలో ఆర్టీజీ ఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చర్చించారు. ఈ ఏడాది అంతటా ఎల్‌నినో ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందని అం చనాలు వస్తున్న నేపథ్యంలో ఇప్పటికే తీసుకున్న చర్యలతో పాటు, రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఉత్పన్న మయ్యే పరిణా మాలను రైతులకు వివరిం చడంతోపాటు ప్రత్యామ్నాయ పంటలు వేసుకు నేలా రైతులను ప్రోత్సహించాలని సూచిం చారు.ఏ ప్రాంతాల్లో ఏయే పంట సాగు చేయా లనే దానిపై రైతులకు వివరించాలని ముఖ్య మంత్రి చెప్పారు. పంటల బీమా యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలని సూచించారు. రాష్ట్ర ంలోని మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల విషయంలో కొంత గ్యాప్ ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఆలూరు నియోజకవర్గ పర్యటనలో ఉద్యోగుల పనితీరు క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వచ్చిన ప్రతిస్పందనను అధికా రుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. విద్యార్థులకు సైకో మెట్రిక్ టెస్టులు : చదువులో టాపర్ అయిన రంపచోడవరం విద్యార్థి శివాని చనిపోవడం చాలా ఆవేదన కలిగించిందన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పరిశీలించేం దుకు సైకో మెట్రిక్ టెస్టులను చేయించాలని విద్యా శాఖ ఆదేశించిందని, ఆ దిశగా చర్యలు తీసుకు ంటున్నామని అధికారులు సీఎంకు వివరిం చారు. మానసిక పరిస్థితిని అంచనా వేసేందుకు నిపుణుల సేవలు తీసుకోవడం తోపాటు టీచర్లకు కూడా అవసరమైన మేరకు శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రధాని ఏపీ పర్యటనపై సమీక్ష : మరోవైపు భోగాపురం ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సచివాల యంలో సమావేశం నిర్వహించారు.

హైదరాబాద్ హైస్పీడ్ రైల్.. భూసేకరణపై కేంద్రం కీలక ప్రకటన



హైదరాబాద్:హైదరాబాద్ కేంద్రంగా నిర్మించ తలపెట్టిన మూడు హైస్పీడ్ రైల్ కారిడార్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ ప్రాజెక్టులకు సంబంధించి ప్రస్తుతం అలైన్‌మెంట్ అధ్యయనాలు మాత్రమే జరుగుతున్నాయని, భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి ప్రతిపాదనలు పంపలేదని స్పష్టం చేసింది. ఈ దశలో హైస్పీడ్ రైల్ పేరుతో ఎవరైనా భూసేకరణకు పాల్పడితే అది చట్టవిరుద్ధం అవుతుందని స్పష్టం చేసింది.కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి శనివారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్–చెన్నై, హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–పుణె హైస్పీడ్ రైల్ కారిడార్ల పురోగతిపై చర్చించారు. సమావేశం అనంతరం ఈ వివరాలను కిషన్ రెడ్డి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు."రైల్వే మంత్రి స్పష్టం చేసిన దాని ప్రకారం.. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి భూసేకరణ అభ్యర్థనలు పంపలేదు. ఈ దశలో హైస్పీడ్ రైల్ పేరుతో జరుగుతున్న ఏ భూసేకరణ అయినా చట్టవిరుద్ధం" అని కిషన్ రెడ్డి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రాజెక్టుల అలైన్‌మెంట్ ఖరారైన తర్వాతే ఆ వివరాలను రాష్ట్ర ప్రభుత్వాలతో, రైతులతో పంచుకోవడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.

కాంగ్రెస్ 'ఓటు చోరీ' ఆరోపణలను తిప్పికొట్టండి



హైదరాబాద్,ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న 'ఓటు చోరీ' ఆరోప ణలను క్షేత్రస్థాయిలో బలంగా తిప్పికొట్టాలని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగానే ఎన్నికల కమిషన్ (ఈసీ) పారదర్శకంగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసిందని ఆయన స్పష్టం చేశారు.శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, మీడియా ప్యానలిస్టులతో జరిగిన సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. దొంగ ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండించారు. వరుస ఎన్నికల్లో ఓటమి పాలవుతున్న కాంగ్రెస్ పార్టీ, రాజ్యాం గబద్ధ సంస్థలపై బురదజల్లే ప్రయత్నం చేస్తోం దని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ చేపట్టిన 'ఓటు చోరీ' ప్రచారాన్ని ప్రజల్లో ఎండగట్టాలని, ప్రజాస్వామ్యంలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. ఓటర్ల జాబితా నుంచి తమ మద్దతుదారుల పేర్లను అక్రమంగా తొలగిస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో రాంచందర్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై కాంగ్రెస్ నేతలు ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు, జాతీయ స్థాయిలో రాష్ట్రపతిని కూడా కలిసి తమ వాదనలు వినిపించారు.

బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదు

పదేళ్లే బీఆర్ఎస్ పాలనలోని భూ అక్రమాలను వెలికితీస్తున్నామని వెల్లడి



హైదరాబాద్ :గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్ల ఆదాయం 21 శాతానికి పైగా పెరిగిందన్న పొంగులేటి ఇదే రేవంత్ రెడ్డి సమర్థ పాలనకు నిదర్శనమని వ్యాఖ్యతెలంగాణలో భూముల విషయంలో బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థ పాలనపై విశ్వాసం ఉంచారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగ ులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో భూములు, ఆస్తుల రిజిస్ట్రేషన్లు గణనీయంగా పెరగడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ఈ అంశంపై ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్య కాలంలో వ్యవసాయ, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వ ఆదాయం భారీగా పెరిగిందని వివరించారు. గత ఏడాదితో పోలిస్తే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం 21.86 శాతం వృద్ధి చెందిందని తెలిపారు. ఈ గణాంకాలే ప్రభుత్వ పనితీరుకు, సీఎం రేవంత్ రెడ్డి పాలనా సామర్థ్యానికి నిదర్శనమని స్పష్టం చేశారు.రాజకీయ లబ్ధి కోసం భూములపై బీఆర్ఎస్ చేసిన అసత్య ప్రచారాలను, ఆరోపణలను ప్రజలు నమ్మలేదని పొంగులేటి అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన భూ అక్రమాలను తమ ప్రభుత్వం వెలికితీస్తోందని తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపుతూ, ప్రజలకు వివాదరహిత భూములను అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు.

బేబీ రుక్సానాకు మెరుగైన వైద్యం, ఆమె తల్లికి ఉద్యోగం కల్పిస్తాం



హైదరాబాద్, అక్టోబరు 10 :

గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బేబీ రుక్సానా ఆరోగ్య పరిస్థితిపై తెలంగాణ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆరా తీశా రు. మంత్రి ఆదేశాలతో ఆయన కార్యాలయ అధికారులు శనివారం ఉదయం గాంధీ హాస్పిటల్‌కు వెళ్లి పాప, ఆమె కుటుంబ సభ్యు లను పరామర్శించారు. హాస్పిటల్ సూపరి ంటెండెంట్, డాక్టర్ ఉషారాణితో మంత్రి ఫోన్‌లో మాట్లాడి పాప ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. పాపకు పుట్టుకతోనే పెద్ద పేగు సమస్య ఉందని, ఈ సమస్యకు చిన్నారికి పుట్టినప్పుడే నీలోఫర్‌లో సర్జరీ చేశారని ఉషారాణి తెలిపారు.ఇటీవలే గాంధీలో పాపకు మరో సర్జరీ జరిగిందని, మరో మూడు నెలల తర్వాత ఇంకొక సర్జరీ చేయాల్సి ఉందని ఆమె వివరించారు.

జగన్‌కు ఈడీ షాక్

అక్రమాస్తుల కేసులపై హైకోర్టును ఆశ్రయించిన ఏజెన్సీ





హైదరాబాద్ :ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించిన అక్రమాస్తుల కేసుల విచారణను వేగవంతం చేయాలని కోరు తూ 'ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్' (ఈడీ) తెలం గాణ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసుల్లో రోజువారీ విచారణ జరిపి, త్వరితగతిన పరిష్క రించేలా ఆదేశాలు ఇవ్వాలని ఈడీ తన పిటి షన్‌లో అభ్యర్థించింది.సుదీర్ఘకాలంగా పెండిం గ్‌లో ఉన్న ఈ కేసులకు సంబంధించి ఈడీ దాఖలు చేసిన తొమ్మిది చార్జిషీట్లు దాదాపు దశాబ్ద కాలంగా సీబీఐ ప్రత్యేక కోర్టులో పెం డింగ్‌లో ఉన్నాయని ఈడీ తెలిపింది. నింది తులు దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్లు పరిష్కా రం కాకపోవడం వల్లే విచారణ ముందుకు సాగడం లేదని పేర్కొంది. విచారణకు జగన్‌తో పాటు ఇతర నిందితులంతా వ్యక్తిగతంగా హాజరయ్యేలా ఆదేశించాలని కూడా ఉన్నత న్యాయస్థానాన్ని కోరింది.గత కొన్నేళ్లుగా ఈ కేసుల్లో ప్రత్యేక కోర్టుల విచారణ, ఉన్నత న్యాయస్థానాల్లో సవాళ్లు వంటి పలు న్యాయపరమైన ప్రక్రియలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌పై తదుపరి విచారణ జరగాల్సి ఉంది.

మౌలాలి గుట్ట వద్ద పాడుబడ్డ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

- వసతులు కల్పించిన తర్వాతే అప్పగించాలని డిమాండ్.



మహబూబ్ నగర్, అక్టోబర్ 11 (తెలంగాణ డైలీ న్యూస్) :
ఏనుగొండ సమీపంలోని మౌలాలి గుట్ట వద్ద పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రస్తుతం నివాస యోగ్యంగా లేకుండా పాడైపోయాయి. ఇళ్ల నిర్మాణం పూర్తయి, గతంలోనే పట్టాలు పంపిణీ చేసినప్పటికీ, వాటిని సమయానికి లబ్ధిదారులకు అప్పగించకపోవడంతో ఆలనాపాలనా కరువైంది. ?ఇప్పుడు అధికారులు, ప్రజాప్రతినిధులు ఆ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించేందుకు సన్నాహాలు చేస్తుండటంతో పత్రికా ప్రతినిధులు అక్కడికి వెళ్లి పరిశీలించగా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయి. ఇళ్లకు కనీస మౌలిక వసతులైన తాగునీరు, విద్యుత్ సరఫరా లేకపోవడమే కాకుండా, పరిసరాల నిర్వహణ కూడా అధ్వానంగా ఉంది. చాలాకాలం పాటు ఖాళీగా వదిలేయడంతో ఆకతాయిలు ఇళ్ల తలుపులు, కిటికీలను ధ్వంసం చేశారు. లోపలంతా దుమ్ము, ధూళి పేరుకుపోయి మనుషులు ఉండటానికి వీలు లేని పరిస్థితి నెలకొంది. ?ఈ కారణాల వల్ల పాడైపోయిన ఇళ్లను స్వీకరించడానికి లబ్ధిదారులు వెనుకంజ వేస్తున్నారు. కేవలం హడావుడిగా ఇళ్లను కేటాయించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని, ముందుగా తాగునీరు, విద్యుత్, రహదారులు, పారిశుద్ధ్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే ధ్వంసమైన తలుపులు, కిటికీలకు మరమ్మతులు చేయించి, ఇళ్లను శుభ్రపరిచిన తర్వాతే లబ్ధిదారులకు అప్పగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వసతులు లేకుండా ఇళ్లను ఇస్తే కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా అవుతుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇళ్లను పూర్తిస్థాయిలో నివాస యోగ్యంగా మార్చాలని ఆశిస్తున్నారు.

పరిగి ఒగ్గు, బిర్లా కళాకారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక...



పరిగి, అక్టోబర్ 11 (తెలంగాణ డైలీ న్యూస్) : నియోజకవర్గ ఒగ్గు, బిర్లా కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అందరి ఏకాభిప్రాయంతో నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. కళాకారుల సంక్షేమం, ఐక్యత లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సభ్యులు తెలిపారు. ఈ నూతన కమిటీ అధ్యక్షుడిగా దండు మహేందర్ (బసిరెడ్డిపల్లి), ఉపాధ్యక్షుడిగా చీలపురం బీరప్ప, ప్రధాన కార్యదర్శిగా మోత్కూరు శ్రీశైలం, కార్యదర్శిగా గూడెం వెంకటేష్, కోశాధికారిగా సోమంగుర్తి శ్రీనివాస్ మరియు మన్నెగూడెం మల్లేష్‌లను ఎన్నుకున్నారు. మండలాల అధ్యక్షుల వివరాలు ?పరిగి మండలం: అధ్యక్షుడిగా బసిరెడ్డిపల్లి రామ్ దాసు స్వామి, ఉపాధ్యక్షురాలిగా మాదరం అంజమ్మ, సలహాదారుడిగా దండు లాలయ్య. పూడూరు మండలం: అధ్యక్షుడిగా కొత్తపల్లి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా సోమన్గుర్తి మల్లేష్, సలహాదారుడిగా రకంచెర్ల సోమయ్య.
దోమ మండలం: అధ్యక్షుడిగా గూడూరు బిర్లా దాను, ఉపాధ్యక్షుడిగా మోత్కూరు మల్లేశం, సలహాదారులుగా నగరం మల్లేష్, దాదాపురం కృష్ణ. కుల్కచర్ల ం చౌడపూర్ మండలాలు: అధ్యక్షుడిగా గూడెం భీమయ్య, ఉపాధ్యక్షుడిగా వీరాపూర్ లింగమయ్య, సలహాదారుడిగా గూడెం శ్రీకాంత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు దండు మహేందర్ ఇతర బాధ్యులు మాట్లాడుతూ... "మాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన కళాకారులందరికీ ధన్యవాదాలు. నియోజకవర్గంలో ఉన్న ఒగ్గు, బిర్లా కళాకారుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి ఈ కమిటీ ఎల్లప్పుడూ ముందుంటుంది. కళాకారులందరినీ ఒకే తాటిపైకి తెచ్చి వారి అభివృద్ధికి కృషి చేస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి హాజరుకానున్న ఎమ్మెల్యే

● సర్పంచ్ బోయ అశోక్ కృషిని అభినందించిన ఎమ్మెల్యే

● ఇందిరమ్మ ఇళ్లు మంజూరు.. ఎమ్మెల్యేకు గ్రామస్తుల కృతజ్ఞతలు



కొందుర్గు, అక్టోబర్ 11 (తెలంగాణ డైలీ న్యూస్) :
గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు స్థానిక ఎమ్మెల్యేను ఆహ్వానించిన సర్పంచ్, రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం పర్వతాపూర్ గ్రామంలో కొత్తగా నిర్మించి, ప్రారంభోత్సవానికి సర్వాంగ సుందరంగా సిద్ధంగా ఉన్న మహిళా సమైక్య భవనం, బీసీ కమ్యూనిటీ భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ను గ్రామ సర్పంచ్ బోయ అశోక్ నేతృత్వంలో గ్రామ ప్రతినిధులు, ప్రజాప్రతిని ధులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి ఎమ్మెల్యేను ఆహ్వానించడం జరిగిం ది. ఆహ్వానాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సాను కూలంగా స్పందిస్తూ, ప్రారంభోత్సవ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... గ్రామంలో మహిళా సమైక్య భవనం, బీసీ కమ్యూనిటీ భవనాల నిర్మాణాన్ని ఎంతో పట్టుదలతో, నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయించిన సర్పంచ్ బోయ అశోక్ ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజాప్రతినిధులకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ?అనంతరం సర్పంచ్ బోయ అశోక్ ను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే, గ్రామానికి నాలుగు ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నట్లు తక్షణమే ప్రకటించారు. అర్హులైన నలుగురు పేద లబ్ధిదారుల పేర్లను వెంటనే నమోదు చేసి ఇవ్వాలని సూచించగా, సర్పంచ్ ఆ వివరాలను ఎమ్మెల్యేకు అందజేశారు.

– 4 ఇళ్లు మంజూరు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు, సర్పంచ్

అడిగిన వెంటనే అనకొండ మా ఆహ్వానాన్ని మన్నించి అభివృద్ధి కార్యక్రమాలకు వస్తానని హామీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ధన్యవాదాలు తెలిపిన పర్వతాపూర్ గ్రామ సర్పంచ్ బోయ అశోక్, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... తమ గ్రామానికి నాలుగు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి శ్రమిస్తున్న ఎమ్మెల్యే సహకారంతో రాబోయే రోజుల్లో పర్వతాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్ది, మరింత అభివృద్ధి చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు బాల్వంత్ రెడ్డి, జనార్దన్ గౌడ్, బుచ్చి రెడ్డి, ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి, వార్డు సభ్యులు మరాఠీ సురేష్, డబ్బు రాకేష్, కాషా యాదయ్య, గ్రామ నాయకులు, ప్రజలు రామ్ రెడ్డి, చిన్నబాలి రమేష్ , పాల్గొన్నారు.

వేధింపులు తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య...

- నిందితుడి అరెస్ట్.. మరో ముగ్గురి కోసం గాలింపు..



నవాబ్‌పేట, అక్టోబర్ 11 (తెలంగాణ డైలీ న్యూస్) :
మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండల పరిధిలోని పోమల్ గ్రామంలో ఈ నెల 5వ తేదీన చోటుచేసుకున్న ఈశ్వర్ అనే వ్యక్తి ఆత్మహత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. వేధింపులకు గురిచేసి ఈశ్వర్ మృతికి కారణమైన ప్రధాన నిందితుడు (ఏ1) పిడుగు సుధాకర్‌ను పోలీసులు ఈరోజు అరెస్టు చేసి న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. ?ఈ కేసు వివరాలను నవాబ్‌పేట సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) వి. నరేందర్ విలేకరులతో మాట్లాడుతూ... నవాబ్ పేట మండలం పోమల్ గ్రామానికి చెందిన ఈశ్వర్ అనే వ్యక్తి, తన భార్య, అత్త, మామలు పిడుగు సుధాకర్ ల నుంచి తీవ్రమైన వేధింపులను ఎదుర్కొన్నాడు. వారి మానసిక, శారీరక వేధింపులు తాళలేక ఈ నెల 5న ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని చేపట్టిన సమగ్ర ?విచారణలో తేలిన ఆధారాల ప్రకారం, ఈశ్వర్ మరణానికి ప్రధాన కారకుడైన పోమల్ గ్రామానికి చెందిన ఏ 1 నిందితుడు పిడుగు సుధాకర్‌ను ఈరోజు అరెస్టు చేశాం. ?ఈ కేసులోని మిగిలిన నిందితులు ఏ 2 ఇంటెనికి రాణి, ఏ 3 ఇంటెనికి మల్లయ్య, ఏ 4 ఇంటెనికి అంజమ్మ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వీరి కోసం ప్రత్యేక బృందాలతో తీవ్రంగా గాలిస్తున్నాం. పరారీలో ఉన్న నిందితులను కూడా త్వరలోనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పరిగి డిపోలో ఎంప్లాయీస్ యూనియన్ కూటమి ఘన విజయం...

- సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు - గౌరవాధ్యక్షులు పెంటయ్య



పరిగి, అక్టోబర్ 11 (తెలంగాణ డైలీ న్యూస్) :
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ఆర్టీసీ) గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో భాగంగా పరిగి ఆర్టీసీ డిపోలో ఎంప్లాయీస్ యూనియన్, టీఎంయూ, ఎస్ఎంయూ కూటమి అఖండ విజయం సాధించింది. డిపో వ్యాప్తంగా ఎంతో ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోలింగ్ ప్రక్రియలో ఉద్యోగులు విశేషంగా పాల్గొన్నారు. డిపోలో ఉన్న మొత్తం 269 ఓట్లకు గాను 266 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా సాగింది. పోలింగ్ ముగిసిన వెంటనే అధికారులు లెక్కింపు ప్రక్రియను చేపట్టారు. ?అనధికారికంగా వెలువ డిన సమాచారం ప్రకారం.. రాష్ట్ర స్థాయిలో ఎంప్లాయీస్ యూనియన్‌కు 137 ఓట్లు రాగా, టీజేఎంయూకు 109 ఓట్లు, తెలంగాణ వర్కర్స్ యూనియన్‌కు 20 ఓట్లు వచ్చాయి. రీజియన్ స్థాయిలో ఎంప్లాయీస్ యూనియన్ 128 ఓట్లు సాధించగా, టీజేఎంయూకు 114 ఓట్లు, తెలంగాణ వర్కర్స్ యూనియ న్‌కు 24 ఓట్లు వచ్చాయి. దాంతో ఎంప్లాయీస్ యూనియన్ కూటమి స్పష్టమైన ఆధిక్యంతో విజయాన్ని కైవసం చేసుకుంది. ?కూటమి విజయం ఖరారైన వెంటనే డిపో ప్రాంగణంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. యూనియన్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. విజయం సాధించిన సందర్భంగా ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు రాకంచర్ల పెంటయ్య, డిపో సెక్రటరీ జె.ఆర్. ప్రసాద్‌లను డిపో ఉద్యోగులు, నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

– ఆదరించిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం – గౌరవ అధ్యక్షులు పెంటయ్య

ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు రాకంచర్ల పెంటయ్య మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా మా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. తమపై ఎంతో నమ్మకం ఉంచి ఆదరించిన ప్రతి ఒక్క ఆర్టీసీ కార్మికుడికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ విజయం కోసం రాత్రింబవళ్లు అహర్నిశలు శ్రమించిన ప్రతి ఆర్టీసీ కార్మిక సోదర, సోదరీమణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తనకు అండగా నిలిచి ధైర్యాన్నిచ్చిన ప్రతి ఒక్కరికీ ఎప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఆర్టీసీ కార్మికుల అభివృద్ధి, వారి సంక్షేమమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తామని పెంటయ్య స్పష్టం చేశారు.

రూ.1000 కోట్ల లావాదేవీలు



సత్తుపల్లి, అక్టోబరు 9 (: సంచలనం సృష్టించిన సైబర్, ఇతర ఆర్థిక నేరాల కేసుల్లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో (సీఎస్‌బీ) అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణం, వేంసూరు మండలం రాజుగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు నిందితుల ఇళ్లలో శుక్రవారం సోదాలు నిర్వహించారు. సీఎస్‌బీ డీఎస్పీ కేవీఎం ప్రసాద్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి వచ్చిన అధికారులు స్థానిక పోలీసుల సాయంతో సైబర్ కేసుల్లో అరెస్టయిన నాగప్రసాద్, సతీశ్‌ల ఇళ్లలో సోదాలు చేశారు. అయితే, సీఎస్‌బీ అధికారులు రావడానికి ముందే వారు బయటకు వెళ్లిపోయినట్లు సమాచారం.సత్తుపల్లిలోని బొప్పన నాగప్రసాద్ ఇంట్లో సోదాలు చేసిన అధికారులు.. మెర్సిడెజ్ బెంజ్ కారు, ఆరు సెల్‌ఫోన్లు, రెండు ల్యాప్‌టాప్‌లు, స్థిరాస్తి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను సీజ్ చేసినట్లు తెలిసింది. వేంసూరు మండలం రాజుగూడెం గ్రామానికి చెందిన మరో నిందితుడు మేడా సతీశ్ ఇంట్లోనూ తనిఖీలు చేసిన అధికారులు స్థిరాస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. సైబర్, ఇతర ఆర్థిక అక్రమాలకు పాల్పడిన ఆరోపణలపై గత జనవరి నుంచి వీఎం బంజర, సత్తుపల్లి పట్టణ పోలీస్టేషన్లలో రెండు కేసులు నమోదయ్యాయి.ఆయా కేసుల దర్యాప్తులో విస్తుపోయే విషయాలు వెల్లడయ్యాయి. సత్తుపల్లి ప్రాంతానికి చెందిన పలువురు నిందితులు రూ.1000 కోట్లపైనే ఆర్థిక అక్రమాలకు పాల్పడ్డారని తేల్చారు. అంతర్జాతీయ సైబర్ క్రైం నేరస్థులతో జతకట్టి ఆస్ట్రేలియా, కంబోడియా తదితర దేశాల్లో కాల్ సెంటర్లు నిర్వహిస్తూ వాటి ద్వారా మన దేశంతో పాటు ఇతర దేశాల వారినీ మోసగించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు.కొల్లగొట్టిన సొత్తును మ్యూల్ ఖాతాల ద్వారా మళ్లించి సొమ్ము చేసుకున్నారని తెలిసింది. ఈ రెండు కేసుల్లో 55 మందిని అరెస్టు చేశారు. వారిలో నాగప్రసాద్, సతీశ్ కూడా ఉన్నారు. సతీశ్ ఖాతా ద్వారా రూ.135.48 కోట్ల లావాదేవీలు జరిగినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ ప్రకటించిన విషయం తెలిసిందే. సత?షతో పాటు ఆయన సోదరి భానుప్రియ, బావ మనోజ్‌కల్యాణ్‌లను కూడా అరెస్టు చేశారు.

భక్త మార్కండేయ ఆధ్వర్యంలో కనకదుర్గ అమ్మవారికి చేనేత పట్టుచీర సమర్పణ:



చిట్యాల అక్టోబర్ 10 : చిట్యాల పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం చేనేత పట్టుచీరను సమర్పించారు. చీరదాత చేపూరి శ్రీనివాస్--శోభ దంపతులు అందించిన పట్టుచీరను ముందుగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కోలాటాలు, భజన పాటలతో ఊరేగింపుగా కనకదుర్గ అమ్మవారి ఆలయానికి తీసుకెళ్లారు. అనంతరం ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చీరదాత దంపతులను, మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతా రమేష్, వైస్ చైర్‌పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులును సంఘం ప్రతినిధులు సన్మానించారు. పద్మశాలి కుల పెద్దలు, మహిళలు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పట్టణంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన కనకం సుధాకర్ కు ఘన సన్మానం

పెద్దపల్లి,అక్టోబర్ 10:-



హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఏఎస్ఐగా పదోన్నతి పొందిన కనకం సుధాకర్ ను శుక్రవారం ఘనంగా సన్మానించారు.8 ఇంక్లైన్ కాలనీలోని 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈదునూరి రమేష్ కె.సుధాకర్ ను శాలువాతో సన్మానించినారు.ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్,సామాజిక కార్యకర్త పల్లె శాంతిరాజ్ మాట్లాడుతూ మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన సుధాకర్ చిన్నతనం ఉండే పోలీసు ఉద్యోగం సంపాదించాలనే కోరికతో కష్టపడి చదువుకొని ఎన్ని అడ్డంకులు,అవాంతరాలు ఎదురైనా గమ్యం దిశగా పయనిస్తూ హెడ్ కానిస్టేబుల్ గా సుధాకర్ ఉద్యోగం సంపాదించారు.అలాగే హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ తన విధి నిర్వహణలో ఎలాంటి రిమార్కులు లేకుండా పై అధికారుల మన్ననలు పొంది ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన సుధాకర్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.

వలిగొండ వాడవాడలా ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ - పూల పండుగతో పులకిస్తున్న ఊరు



వలిగొండ అక్టోబర్ 10 బతుకమ్మ పండుగ వేడుకలతో వలిగొండ పట్టణ కేంద్రంలోని పలు విధులు సందడిగా మారాయి.ఊరిలో వాడవాడలా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.తొలిరోజు అయిన ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా వలిగొండలోని ప్రతి వాడలో ఆడపడుచులు గుంపులు గుంపులుగా చేరారు. ఇంటి ముందు ముగ్గులు, గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు.తంగేడు, గునుగు, బంతి, చేమంతి పూలతో మన ప్రకృతి సంస్కృతిని చాటుతూ, పూలనే దేవతగా కొలుస్తూ మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.సాయంత్రం కాగానే వాడల్లోని బతుకమ్మల చుట్టూ చేరి, వలయంగా నిలబడి ఆటపాటలతో అలరించారు. చిన్నారుల నుండి వృద్ధుల వరకు అందరూ పాల్గొని వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి

వలిగొండ అక్టోబర్ 10



ఆడపడుచులందరికీ ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజించే గొప్ప సంప్రదాయం మన బతుకమ్మ పండుగ గొప్పతనమని అన్నారు.వాడవాడలా జరుగుతున్న బతుకమ్మ వేడుకలు మన ఐక్యతకు, మన సంస్కృతికి నిదర్శనమని, రాబోయే తొమ్మిది రోజులు అందరూ కలిసికట్టుగా, సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ఆడబిడ్డలందరికీ సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.

పరిగి గడ్డపై కొప్పుల కుటుంబం వేసిన ముద్రను ఏ శక్తీ చెరపలేదు...

- కొప్పుల సేవలను చూసి ఓర్వలేకే కక్షసాధింపు రాజకీయాలు..
- ఎమ్మెల్యే ఎన్ని సినిమాలు తీసిన ప్రజల నమ్మే పరిస్థితిలో లేరు..
- రైతుల పొట్ట కొట్టి, కోట్లు కొల్లగొట్టడమే ఎమ్మెల్యే నైజం...
- మాజీ ఎమ్మెల్యే చేసిన పనులను.. ప్రారంభించడమే ఎమ్మెల్యే పని..
- పరిగి కాంగ్రెస్ ఎమ్మెల్యేపై కౌన్సిలర్ రవికుమార్ తీవ్ర విమర్శలు



పరిగి, అక్టోబర్ 11 (తెలంగాణ డైలీ న్యూస్) :

పరిగిలో రాజకీయం హీటెక్కింది. కొప్పుల కుటుంబాన్ని టార్గెట్ చేయడంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, కౌన్సిలర్ బి. రవికుమార్ తీవ్ర ఆగ్రహం, పరిగి కాంగ్రెస్ ఎమ్మెల్యే తీరుపై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, 10వ వార్డు కౌన్సిలర్ బి. రవికుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కొప్పుల కుటుంబాన్ని టార్గెట్ చేస్తూ సినిమా రూపంలో ప్రచారం చేయించుకోవడం ఎమ్మెల్యే దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని విమర్శించారు. ?నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అబద్ధాలు, సోషల్ మీడియా సోకులకే ప్రస్తుత పాలన పరిమితమైందని ఆరోపించారు. కొప్పుల కుటుంబం పరిగి ప్రాంతానికి చేసిన సేవలు, అభివృద్ధిని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని స్పష్టం చేశారు.వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే తీరును తీవ్రంగా తప్పుపడుతూ పరిగి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, 10వ వార్డు కౌన్సిలర్ బి. రవికుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒక ఎమ్మెల్యే హోదాలో ఉండి కేవలం కొప్పుల కుటుంబాన్ని టార్గెట్ చేయడమే లక్ష్యంగా సినిమా రూపంలో ప్రచారాలు, ట్రైలర్లు విడుదల చేయించుకోవడం ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యేకే చెల్లుతుందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ... గతంలో ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసి పరిగి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లిన ఘనత తమ నాయకుడికే దక్కుతుందని, కానీ ఇప్పుడున్న ప్రస్తుత ఎమ్మెల్యే మాత్రం ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసగించి గద్దెనెక్కిన తర్వాత ప్రజలకు గుండు సున్నా మిగిల్చారని మండిపడ్డారు.

– అభివృద్ధి లేదు.. అబద్ధాలే ప్రచారం...

గత మూడేళ్ల కాలంలో పరిగి ఎమ్మెల్యే ఏం చేశారంటూ రవికుమార్ నిలదీశారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు అభివృద్ధి పేరు చెప్పి, ఇండస్ట్రియల్ కారిడార్ల పేరుతో చిన్న, సన్నకారు రైతుల పొట్ట కొట్టి వారి భూములు లాక్కోవడం, వాటిని ఉన్నతాధికారులకు అప్పజెప్పి కోట్లకు కోట్లు కొల్లగొట్టడమే ప్రస్తుత ఎమ్మెల్యే చేసిన ఏకైక ఘనత అని ఆరోపించారు. ఇంకొక బ్రహ్మాండమైన పని ఏదైనా ఉందంటే, అది ఉదయం లేచిన మొదలు సాయంత్రం పడుకునే వరకు పచ్చి అబద్ధాలు నోటికి ఎంత వస్తే అంత మాట్లాడడం, ప్రజలను మభ్యపెట్టడమేనని విమర్శించారు. నియోజకవర్గంలో అభివృద్ధి చేయడం ఎలాగో తెలియక, కేవలం కల్లబొల్లి మాటలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

– మాజీ ఎమ్మెల్యే పనులను ప్రారంభించుకోవడం సిగ్గుచేటు...

గత ఐదేళ్ల పాటు పరిగి ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నియోజకవర్గంలో ఎన్నో చారిత్రాత్మక అభివృద్ధి పనులు చేపట్టారని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అండగా నిలిచారని రవికుమార్ గుర్తుచేశారు. మాజీ ఎమ్మెల్యే హయాంలో మంజూరై, చేపట్టిన అభివృద్ధి పనులను ఇప్పుడున్న ఎమ్మెల్యే స్వయంగా తానే ప్రారంభించినట్లు చెప్పుకోవడం ఆయన దివాలాకోరు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. పనిచేసే నాయకుడు ఎప్పుడూ అరవడు.. చేతల్లో చేసి చూపిస్తాడు.. అలాంటి నిజమైన నాయకుడే మా మహేష్ రెడ్డి అని కొనియాడారు.

– సినిమాలతో కొప్పుల ముద్రను చెరపలేరు..

సోషల్ మీడియా సోకులతో, నిందలతో నువ్వు ఎన్ని సినిమాలు తీయించుకున్నా, ఎన్ని చిత్ర విచిత్రాలు చేసినా పరిగి గడ్డపై కొప్పుల కుటుంబం వేసిన చెరగని అభివృద్ధి ముద్రను ఏ శక్తీ చెరపలేదని రవికుమార్ హెచ్చరించారు. బయోగ్రఫీ అంటే తాము నివసిస్తున్న ప్రాంతంలో ప్రజల కోసం చేసిన మంచి పనుల గురించి, సంక్షేమ కార్యక్రమాల గురించి తీయాలని, కానీ ఇక్కడ ఎమ్మెల్యే మాత్రం కేవలం రాజకీయ కక్షతో తమ నాయకుడిని టార్గెట్ చేస్తూ సినిమా తీయించుకోవడం అత్యంత హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. దీన్ని బట్టి చూస్తే ప్రజలకు ఒక స్పష్టమైన నిజం అర్థమైందని, అదేమిటంటే కొప్పుల కుటుంబం అంటే నీకు ఎంత భయమో నువ్వే స్వయంగా ఒప్పుకున్నట్టు స్పష్టమవుతోందని రవికుమార్ మండిపడ్డారు. మీరు విడుదల చేసిన ట్రైలర్ చూస్తేనే మీ భయం బయటపడిందన్నారు.

– కొప్పుల కుటుంబ సేవలు చిరస్మరణీయం..

ఈ సందర్భంగా దివంగత మాజీ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్ రెడ్డి పరిగి ప్రాంత ప్రజలకు 50 ఏళ్లకు పైగా అందించిన నిస్వార్థ సేవలను రవికుమార్ గర్వంగా గుర్తుచేశారు. ఆ కుటుంబం చేసిన సేవలు, పరిగి ప్రాంతాన్ని ప్రతి రంగంలోనూ అగ్రగామిగా నిలబెట్టిన ఘనత కొప్పుల కుటుంబానికే దక్కుతుందని స్పష్టం చేశారు. పరిగి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి ఒక్క కొప్పుల కుటుంబంతోనే సాధ్యమని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే మాత్రం లేచిన కాడి నుంచి గప్పాలు కొట్టడం, అబద్ధాలు వల్లెవేయడం, సోషల్ మీడియాలో రీల్స్, సోకుల కోసం పాకులాడడానికే పరిమితమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని, లేదంటే ప్రజలే తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతారని రవికుమార్ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

– 2014 లోను ఇవే అబద్ధపు ప్రచారాలు..

2014లో గెలిచినప్పుడు రంగారెడ్డి-పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరు ఇస్తామని గ్రామ గ్రామాన ప్లెక్సీలు వేసి సోషల్ మీడియాలో సోకులు పడ్డారే తప్ప... అది ఎక్కడ జరగలేదు.. తుంకలగడ్డ మీదుగా రైలు వస్తుందంటూ ఇవి కూడా ప్రచారాలు చేస్తూ గ్రామ గ్రామాన ప్లెక్సీలు కట్టుకోవడం జరిగింది. మరి ఇప్పటివరకు తుంకలగడ్డ మీదుగా ట్రైన్ మాత్రం వెళ్లడం లేదంటూ.. మండిపడ్డారు కేవలం ఎమ్మెల్యే ప్రజలను నమ్మించారని విమర్శించారు. రైల్వే సర్వే పూర్తి కావడం, కనులు ప్రారంభమవుతున్నాయనే అంశాలపై కేవలం అబద్ధాలు చెబుతున్నారే తప్ప ఆచరణలో శూన్యమని మండిపడ్డారు. ఇది మీ తాత తరం కాదు, జేజమ్మ తరం కాదు... కాంగ్రెస్ హయాంలో సాధించేది ఏమీ లేదు అని ఘాటుగా వ్యాఖ్యానించారు. కేవలం పది శాతం మాత్రమే మిగిలిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయడానికి కాంగ్రెస్ నాయకులు దద్దమ్మల్లా వ్యవహరిస్తున్నారని రవికుమార్ ధ్వజమెత్తారు.

– నత్తనడకన రోడ్డు నిర్మాణ పనులు పట్టించుకోని... ఎమ్మెల్యే

వికారాబాద్-పరిగి, షాద్‌నగర్-పరిగి వరకు ఫోర్ లైన్ రోడ్డు వేస్తున్నామంటూ ఘనంగా పనులను ప్రారంభించారు మొదట చేయకచేకంగా పనులు కొనసాగినప్పటికీ ఇప్పుడు మాత్రం పూర్తిగా రోడ్డు నత్తనడకన సాగుతున్నా యని రవికుమార్ మండి పడ్డారు. తనకు సంబంధం లేకపోయినా నత్తనడకన కొనసాగు తున్న బీజాపూర్ హైవే రోడ్డు కూడా నేనే వేయిస్తున్నానంటూ ఎమ్మెల్యే ప్రచారం చేసుకుంటున్నారని కౌన్సిలర్ రవికుమార్ ఆరోపించారు.చేసిన పనులు చెప్పుకుంటే తప్పులేదు కానీ, సంబంధం లేని పనులను కూడా తమవేనని చెప్పుకోవడం సిగ్గుచేటని కౌన్సిలర్ బి. రవికుమార్ విమర్శించారు.

– మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అందరివాడు...

ఒకే వర్గానికి ప్రాధాన్యతనిచ్చే నాయకుడు మా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కాదని కౌన్సిలర్ బి. రవికుమార్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల లాగా కేవలం ఒకే వర్గానికి పెద్దపీట వేస్తూ, బలహీన వర్గాలను పట్టించుకోని స్వభావం ఆయనది కాదని కొనియాడారు. కుల, మతాలకు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాలను తన సొంత కుటుంబ సభ్యుల్లా భావించి ఆదరించే గొప్ప నాయకుడు మహేష్ రెడ్డి అని ప్రశంసించారు. నియోజకవర్గ ప్రజలందరినీ ఒకే కుటుంబంగా భావించే నాయకుడు తమ మహేష్ రెడ్డి అని, ఆయనపై ప్రజలందరికీ సంపూర్ణ విశ్వాసం ఉందని రవికుమార్ పేర్కొన్నారు.

వికారాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం.

- ప్రేమ వేధింపులతో యువతి బలవన్మరణం..

పరిగి, అక్టోబర్ 11 (తెలంగాణ డైలీ న్యూస్) :



వికారాబాద్ జిల్లా పరిగి మండలం రావులపల్లిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రేమ పేరుతో ఓ యువకుడు చేసిన వేధి ంపులు భరించలేక, ఆ విషయం కుటుంబ సభ్యులకు తెలియ డంతో భయాందోళనకు గురైన యువతి బావిలో దూకి ఆత్మ హత్య చేసుకుంది. ఓ సిటీ కెమెరాలో రికార్డు అయినా యువతి వీడియో దృశ్యాలను చూసి ఇది హత్యనా లేక ఆత్మహత్యనా అనే కోణంలో గ్రామస్తుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వికారాబాద్ మండలం గుడుపల్లికి చెందిన చరణ్ అనే యువకుడు తల్లిదండ్రులు లేకపోవడంతో తన అమ్మమ్మ గ్రామమైన పరిగి మండలం రావులపల్లిలో ఉంటున్నాడు. అదే గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమించాలంటూ గత కొంతకాలంగా ఆమె వెంటే పడుతూ తరచూ వేధింపులకు గురిచేస్తున్నాడట శుక్రవారం రాత్రి చరణ్ ఆ యువతికి మెసేజ్ చేస్తూ.. నీతో మాట్లాడాలి కలుస్తావా, లేదా నేను ఆత్మహత్య చేసుకోవాలా.. అంటూ బెదిరించాడు. దీంతో ఆందోళన చౌ ం ది న యువతి బయటకు వచ్చి ఆ యువకుడితో ఎందుకు బయటికి రమ్మన్నావు అని గొడవపడి వెళ్ళిపోయింది. అదే సమయంలో నిందితుడు పై అనుమానం వచ్చి యువతి కుటుంబ సభ్యులు.. చరణ్ ను పట్టుకున్నారు. మా అమ్మాయి ఎక్కడా అని అడుగుతున్నడంతో నేను బయటకు వచ్చిన విషయం యువతి కుటుంబ సభ్యులకు తెలిసి పోవడంతో తీవ్ర భయాందోళనకు గురైన యువతి గ్రామ సమీపంలోని ఓ వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఓవైపు ఆరోపణలు ఉంటే.. మరోవైపు నిందితుడు చరన్, యువతిని హత్య చేసి బావిలో పడేశారంటూ మరోవైపు ఆరోపణలు ఉన్నాయి.

– గ్రామస్తుల్లో పలు అనుమానాలు..

అయితే అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనపై గ్రామస్తుల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రేమ వేధింపులకు పాల్పడిన నిందితుడే ఆ యువతిని హత్య చేసి బావిలో పడేశాడా లేక భయంతో తానే ఆత్మహత్య చేసుకుందా? అనే చర్చ గ్రామంలో నడుస్తోంది. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పరిగి పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని, బావిలో నుంచి మృతదేహాన్ని వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృ తురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసు నమోదు చేసుకుని అన్ని కోణాలలోనూ దర్యాప్తు చేస్తున్నారు.



రాకంచెర్ల పెంటయ్య, కు ఘన సన్మానం

- పెంటయ్యకు ఎమ్మార్పీఎస్ నాయకుల శుభాకాంక్షలు వెల్లువ
- ఎమ్మార్పీఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన పెంటయ్య,



పూడూర్, అక్టోబర్ 11 (తెలంగాణ డైలీ న్యూస్) :

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) లో ఇటీవల జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ కూటమి సాధించిన ఘన విజయం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ చారిత్రాత్మక విజయం సాధించిన సందర్భంగా, వికారాబాద్ జిల్లా పూడూరు మండల పరిధిలోని ఎంఆర్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట) నాయకులు శనివారం రాకంచెర్ల గ్రామంలోని "మేము సైతం" ఫౌండర్ మరియు ఆ సంస్థ గౌరవ అధ్యక్షులు రాకంచెర్ల పెంటయ్యను వారి ఆఫీసు ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూడూరు మండల ఎంఆర్పీఎస్ నాయకులు మాట్లాడుతూ... ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం, వారి హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించే నాయకత్వానికి ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనమని కొనియాడారు. ?కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకులను అభినందించడం మా బాధ్యత అని వారు పేర్కొన్నారు. ?అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి "మేము సైతం" ఫౌండర్ రాకంచెర్ల పెంటయ్య అందిస్తున్న సేవలు ఎనలేనివని ప్రశంసించారు. ?భవిష్యత్తులోనూ , కర్షక సామాజిక అంశాలపై ఇదే స్ఫూర్తితో పోరాటాలు సాగిస్తామని, పెంటయ్య గారి మార్గదర్శకత్వం జిల్లాలో మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

- ఎమ్మార్పీఎస్ నాయకుల కృతజ్ఞతలు తెలిపిన - పెంటయ్య

తనను ఘనంగా సన్మానించిన పూడూరు మండల ఎంఆర్పీఎస్ నాయకులకు రాకంచెర్ల పెంటయ్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భం గా పెంటయ్య మాట్లాడుతూ... ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల విజయం కేవలం ఒక సంఘం గెలుపు కాదని, ఇది కార్మిక శక్తి ఐక్యతకు దక్కిన నిజమైన విజయం అని కొనియాడారు. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం రాజీలేని పోరాటం చేయాల్సిన బాధ్యత గెలిచిన ప్రతి నాయకుడిపై ఉందని ఆయన గుర్తుచేశారు. మేము సైతం" ఫౌండర్ గా తాము ఎప్పుడూ పేద ప్రజల, కార్మికుల, మరియు అణగారిన వర్గాల వెన్నంటే ఉంటామని, ప్రజా సమస్యలపై భవిష్యత్తులోనూ తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని పెంటయ్య స్పష్టం చేశారు. ?ఈ కార్యక్రమంలో పూడూరు మండలంలోని పలు గ్రామాల ఎంఆర్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, "మేము సైతం" ఫౌండర్ సభ్యులు పాల్గొన్నారు.

నర్వలో బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం:

విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షులు అజిత సింహారెడ్డి పిలుపు



నర్వ అక్టోబర్10

మండల కేంద్రంత్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు నమోదు (ఎన్రోల్మెంట్) మరియు పట్టభద్రుల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని బిజెపి నర్వ మండల అధ్యక్షుడు అజిత సింహారెడ్డి పిలుపునిచ్చారు. ఈ ఆదివారం (11-10-2026) ఉదయం 10:00 గంటలకు నర్వ మండల కేంద్రంలోని బిజెపి కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి గారి ఫామ్ హౌస్ వద్ద ఈ కీలక సమావేశం జరగనుంది.రేపు జరగబోయే ఈ ఎన్రోల్మెంట్ మరియు సన్నాహక సమావేశానికి నర్వ మండలంలోని బిజెపి ప్రధాన నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, బూత్ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు అందరూ సకాలంలో హాజరై, సమావేశాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఆయన కోరారు. పట్టభద్రుల ఓట్ల నమోదు ప్రక్రియను గ్రామగ్రామాన వేగవంతం చేయడం మరియు ఎన్నికల వ్యూహాలపై ఈ సమావేశంలో కూలంకషంగా చర్చించనున్నట్లు అజిత సింహారెడ్డి తెలిపారు.

అంగన్వాడీ ఖాళీల జాబితాలో అధికారుల నిర్లక్ష్యం..

- మైనారిటీలు లేని ఊరిలో మైనారిటీ రిజర్వేషనా...
- అధికారుల నిర్లక్ష్యంపై రాంరెడ్డిపల్లి గ్రామస్తుల ఆగ్రహం.

కుల్కచర్ల, అక్టోబర్ (తెలంగాణ డైలీ న్యూస్) :

అధికారుల నిర్లక్ష్యం అంగన్వాడి టీచర్లు ఆయాల ఖాళీ పోస్టుల జాబితాలో పొరపాట్లు అధికారుల నిర్లక్ష్యపు వైఖరి పై ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం రాంరెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడీ టీచర్, ఆయా పోస్టుల భర్తీకి సంబంధించి అధికారుల తీరుపై స్థానికులు మండిపడుతున్నారు. గ్రామంలో అసలు మైనారిటీ జనాభానే లేనప్పటికీ, అంగన్వాడీ టీచర్ పోస్టును మైనారిటీ వర్గానికి కేటాయించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. మా గ్రామంలో ఒక్క మైనారిటీ కుటుంబం కూడా లేదు. అలాంటప్పుడు ఈ పోస్టును మైనారిటీలకు ఎలా కేటాయిస్తారు?" అని రాంరెడ్డిపల్లి గ్రామస్తులు బహిరంగంగానే అధికారులను నిలదీస్తున్నారు.

గ్రామంలో అంగన్వాడీ ఆయా పోస్ట్ ఖాళీగా ఉన్నప్పటికీ, అధికారులు విడుదల చేసిన వేకెన్సీ (ఖాళీల) జాబితాలో ఆ పోస్టును అసలు చూపించకపోవడంపై గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.


- సమగ్ర సర్వే లేకుండానే జాబితానా?...

గ్రామంలోని వాస్తవ పరిస్థితులు, జనాభా లెక్కలు తెలుసుకోకుండా అధికారులు కార్యాలయాల్లో కూర్చుని సర్వే చేయకుండానే ఈ జాబితాను రూపొందించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అర్హులైన స్థానిక అభ్యర్థులకు అవకాశం దక్కకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."మా గ్రామంలో లేని మైనారిటీలకు పోస్టు కేటాయించడం ఎంతవరకు సమంజసం? ఖాళీగా ఉన్న ఆయా పోస్టును దాచడం వెనుక అంతరార్థం ఏమిటి?" అని రాంరెడ్డిపల్లి ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

-తక్షణమే సరిచేయాలని డిమాండ్

ఈ దఫా విడుదల చేసిన జాబితాను వెంటనే సవరించాలని, రాంరెడ్డిపల్లి గ్రామ జనాభా ప్రాతిపదికన పోస్టులను పునర్విభజించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఖాళీగా ఉన్న ఆయా పోస్టును కూడా వెంటనే రిక్రూట్‌మెంట్ జాబితాలో చేర్చి, స్థానిక అర్హులైన మహిళలకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఈ పొరపాట్లను సరిదిద్దకపోతే ఆందోళన పడతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

116	Vikarabad	Kodangal	Regadimailram	1409148	LINGA NAIK TANDA	No	Yes		ST	10.10.2026	24.10.2026
117	Vikarabad	Kodangal	Bomraspet	1409095	MADANPALLY TANDA	No	Yes		ST	10.10.2026	24.10.2026
118	Vikarabad	Kodangal	Rudraram	1409066	TEKULCODE (T)	No	Yes		ST	10.10.2026	24.10.2026
119	Vikarabad	Kodangal	Regadimailram	1409151	URUVENKI TANDA	No	Yes		ST	10.10.2026	24.10.2026
120	Vikarabad	Kodangal	Hasnabad	1409043	YEKACHERU TANADA	No	Yes		ST	10.10.2026	24.10.2026
121	Vikarabad	Kodangal	Dudval	1409129	YELLAGADDA TANDA	No	Yes		ST	10.10.2026	24.10.2026
122	Vikarabad	Kodangal	Regadimailram	1409146	RAMNAIK TANDA	No	Yes		ST	10.10.2026	24.10.2026
123	Vikarabad	Kodangal	Hasnabad	1409042	PALGURALLA TANDA	No	Yes		ST	10.10.2026	24.10.2026
124	Vikarabad	Kodangal	Regadimailram	1409142	BAMACHERU TANDA	No	Yes		ST	10.10.2026	24.10.2026
125	Vikarabad	Parigi	GODUGONPALLY	1508062	BOMPALLY	Yes	No	(BC-A)		10.10.2026	24.10.2026
126	Vikarabad	Parigi	CHOWDAPUR	1508297	BUREDDYPALLY	Yes	No	(EWS)		10.10.2026	24.10.2026
127	Vikarabad	Parigi	CHOWDAPUR	1508304	HANMAIPALLY	Yes	No	(BC-B)		10.10.2026	24.10.2026
128	Vikarabad	Parigi	MUJAIDPUR	1508095	ADIVIVENKATAPOOR	Yes	No	(OC)		10.10.2026	24.10.2026
129	Vikarabad	Parigi	KULKACHERLA	1508091	CHAPALAGUDEM	Yes	No	(OC)		10.10.2026	24.10.2026
130	Vikarabad	Parigi	DADAPUR	1508082	MALLEPALLY	Yes	No	(EX-S/OC)		10.10.2026	24.10.2026
131	Vikarabad	Parigi	MUJAIDPUR	1508111	MUJAHIDPOOR - II	Yes	No	(BC-C)		10.10.2026	24.10.2026
132	Vikarabad	Parigi	MUJAIDPUR	1508108	PUTTAPAHAD	Yes	No	(EWS)		10.10.2026	24.10.2026
133	Vikarabad	Parigi	DOMA	1508067	RAKONDA	Yes	No	(BC-D)		10.10.2026	24.10.2026
134	Vikarabad	Parigi	MUJAIDPUR	1508112	RAMREDDYPALLY	Yes	No	(BC-E)		10.10.2026	24.10.2026
135	Vikarabad	Parigi	PARIGI	1508008	SULTHANNAGAR	Yes	No	(BC-A)		10.10.2026	24.10.2026
136	Vikarabad	Parigi	MARIKAL	1508135	KOTHAPALLY - I	Yes	No	(OC)		10.10.2026	24.10.2026



దౌల్తాబాద్‌లో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు.

- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ సంబరాలు.



దౌల్తాబాద్ అక్టోబర్ 10

తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ ప్రారంభాన్ని సూచించే ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మహిళలు, యువతులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, బతుకమ్మల చుట్టూ వలయాకారంలో తిరుగుతూ సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. పూలతో పేర్చిన బతుకమ్మలతో మండల కేంద్రంలో పండుగ శోభ సంతరించుకుంది.ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలను పూజిస్తూ, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మహిళలు ఆకాంక్షించారు. తరతరాలుగా వస్తున్న బతుకమ్మ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, భావితరాలకు తెలంగాణ సంస్కృతిని పరిచయం చేయడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని పలువురు పేర్కొన్నారు.ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన పండుగ సంబరాలు రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా కొనసాగనున్నాయి. మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలతో మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది.

వైద్య విద్యార్థికి ఎమ్మెల్యే వేముల వీరేశం అండ:



చిట్యాల : అక్టోబర్ 10):

అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బూడిద శేఖర్ కుటుంబానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం అండగా నిలిచారు. చిట్యాల మున్సిపాలిటీ ఏడో వార్డుకు చెందిన శేఖర్ కుమార్తె సాధ్విక వైద్య విద్య అభ్యసించేందుకు అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తానని ఇచ్చిన హామీ మేరకు, ఆమె మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ ఫీజు రూ.1,20,000ను అందజేశారు. శేఖర్ మృతి అనంతరం ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న వేముల వీరేశం.. సాధ్విక వైద్య విద్యకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని గతంలో హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా మొదటి సంవత్సరం ఫీజును అందజేయడంతో పాటు, మిగిలిన నాలుగేళ్ల ఫీజును కూడా తానే చెల్లిస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సాధ్వికను అభినందించిన ఎమ్మెల్యే, ఆమె బాగా చదువుకొని వైద్యురాలిగా ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తన కుమార్తె కూడా ఎంబీబీఎస్ చదువుతోందని పేర్కొంటూ, వైద్య విద్యకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉన్నా, అవసరమైన సహాయం కావాలన్నా తన కుమార్తె విన్నుత్నను సంప్రదించాలని సూచించారు. అనంతరం విన్నుత్నను సాధ్వికకు పరిచయం చేశారు. సాధ్విక వైద్య విద్యకు ఆర్థిక సహాయం అందించి, భవిష్యత్తులోనూ అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే వేముల వీరేశానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ కౌన్సిలర్ దేశపాక లతా రాజేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బి-స్మాట్ బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న మదర్ తెరిసా స్కూల్ టీచర్ ఖ. అనిత

రామన్నపేట అక్టోబర్ 10:

బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (బి-స్మాట్) ఆధ్వర్యంలో యాదాద్రి-భువనగిరి జిల్లాలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో మదర్ తెరిసా హై స్కూల్, రామన్నపేటకు చెందిన ఉపాధ్యాయురాలు ఖ. అనిత ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు.అక్టోబర్ 02న భువనగిరిలోని వివేరా హోటల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకున్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నందుకు గాను ఆమెకు ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మార్టిన్





ఆమెను అభినందించినారు

ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ పండుగ

తుర్కపల్లి, అక్టోబర్ 10

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో శనివారం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మను పేర్చి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. పూలను పూజించే విశిష్టమైన పండుగ బతుకమ్మ పండుగ అని, ప్రకృతిలో పూలు అంతర్భాగమని, బతుకమ్మ పండుగ ప్రకృతిలో మానవులకు ఉన్న అనుబంధాన్ని చాటి చెబుతుందని, ఇలాంటి పండగల ద్వారా సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు

జనరల్ న్యూస్

ఫిట్‌నెస్ లేక పక్కకు తప్పుకున్న పాండ్యా..



రాంచీలో సంజూ సునామీ.. సెంచరీ మిస్సవడంతో పాటు చెత్త రికార్డు నమోదు

వెస్టిండీస్?తో రాంచీ వేదికగా జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో భారత వికెట్ కీపర్ సంజూ శాంసన్ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో మళ్లీ ఫామ్ లోకి వచ్చాడు. కరేబియన్ బౌలర్లపై ఆరంభం నుంచే విరుచుకుపడిన సంజూ కేవలం 41 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో ఏకంగా 82 పరుగులు సాధించాడు. ఈ దూకుడు ఇన్నింగ్స్ కారణంగానే భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 249 పరుగుల భారీ స్కోరును నమోదు చేయడం సాధ్యమైందిమరోసరి సెంచరీ మిస్సయిన శాంసన్అద్భుతమైన ఫామ్‌లో కనిపిస్తున్నప్పటికీ సంజూ శాంసన్‌కు సెంచరీ చేసే అదృష్టం మాత్రం దక్కలేదు. సెంచరీకి చేరువవుతున్న సమయంలో కీలక తరుణంలో వికెట్ సమర్పించుకుని నిరాశగా పెవిలియన్ చేరాల్సి వచ్చింది. ఈ ఏడాదిలో ఇలా సెంచరీ చేజార్చుకోవడం సంజూకు ఇది మూడోసారి కావడం గమనార్హం.ఆ జాబితాలో చెత్త రికార్డుఅంతర్జాతీయ టీ20 క్రికెట్ చరిత్రలో ఒకే క్యాలెండర్ ఇయర్లో మూడుసార్లు 80 నుంచి 90 పరుగుల మధ్యలో అవుట్ అయిన ప్రపంచంలోని మొట్టమొదటి బ్యాటర్‌గా సంజూ శాంసన్ చెత్త రికార్డు మూటగట్టుకున్నాడు. రాంచీలో 82 పరుగుల వద్ద వెనుదిరిగిన ఆయన, అంతకుముందు అహ్మదాబాద్ వేదికగా న్యూజిలాండ్‌పై 89 పరుగులు, అలాగే వాంఖడే స్టేడియంలో ఇంగ్లాండ్‌పై 89 పరుగులు చేసి తృటిలో సెంచరీలు కోల్పోయారు. ఈ మూడు మ్యాచ్‌లలోనూ శతకం సాధించి ఉంటే విమర్శకులు ఎప్పుడో మౌనంగా ఉండేవారు.మ్యాచ్ అనంతరం తన ఇన్నింగ్స్ గురించి మాట్లాడుతూ సంజూ కొన్ని కీలక విషయాలు పంచుకున్నారు. ప్రాక్టీస్ సెషన్‌లోనే పిచ్ స్వభావం తనకు అర్థమైందని, బంతి వేగంగా వస్తుందని ముందే అంచనా వేసినట్లు తెలిపారు. ప్రతి బంతిని పెద్ద షాట్ ఆడాలనే ఉద్దేశంతోనే క్రీజులోకి దిగానని, మైదానంలో ఎలాంటి ముందుస్తు ప్లాన్లు వేసుకోకుండా కేవలం పరిస్థితులకు తగినట్లుగా ఆడటానికే ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు.దేశం కోసం ఆడడమే ముఖ్యం

క్రికెట్‌లో ఫలితాలు ఎప్పుడూ ఒకేలా ఉండవని, ఒక ప్రొఫెషనల్ ఆటగాడిగా ఎల్లప్పుడూ ఒత్తిడిని ఎదుర్కొంటూనే దేశం కోసం ఉత్తమ ప్రదర్శన ఇవ్వడమే తన ప్రధాన కర్తవ్యమని

కాసుల వర్షం కురిపించిన కండోమ్ కంపెనీ షేర్లు..



భారత స్టాక్ మార్కెట్‌లో కొన్ని కంపెనీల షేర్లు దీర్ఘకాలంలో అద్భుతమైన రాబడులను అందిస్తూ ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిస్తుంటాయి. అలాంటి కంపెనీల్లో ఒకటి. కండోమ్‌లు, ఇతర నిరోధక ఉత్పత్తులను తయారు చేసే ఈ కంపెనీ షేరు గత పదేళ్లలో సుమారు 14,057 శాతం రాబడిని అందించినట్లు నివేదికలు చెబుతున్నాయి. దీంతో ఈ స్టాక్ మరోసారి మార్కెట్‌లో చర్చనీయాంశంగా మారింది.

కుపిడ్ లిమిటెడ్ అంటే ఏమిటి?కుపిడ్ లిమిటెడ్ భారతదేశానికి చెందిన ఒక తయారీ సంస్థ. ఈ కంపెనీ పురుషుల కండోమ్‌లు, మహిళల కండోమ్‌లు, నీటి ఆధారిత లూబ్రికెంట్ జెల్లీ, వైద్య పరీక్షలకు ఉపయోగించే ×ణ కిట్లను తయారు చేస్తుంది. కంపెనీకి స్వంత పరిశోధన, అభివృద్ధి కేంద్రం కూడా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లలోనూ తన ఉత్పత్తులను విక్రయిస్తోంది.పదేళ్లలో 14,057 శాతం రాబడి.. ఎంత పెరిగింది?కుపిడ్ లిమిటెడ్ షేరు పదేళ్ల కాలంలో సుమారు 14,057 శాతం రాబడిని అందించింది. అంటే, షేరు ధరలో వచ్చిన పెరుగుదల దీర్ఘకాలిక ఇన్వెస్టర్లకు గణనీయమైన లాభాలను అందించింది. అయితే, ఈ రాబడి గత పనితీరుకు సంబంధించినది మాత్రమే. భవిష్యత్తులోనూ ఇదే స్థాయిలో లాభాలు వస్తాయని హామీ లేదు.కుపిడ్ లిమిటెడ్ షేరు బీఎస్ఈలో సుమారు 3 శాతం పెరిగి రూ.368 స్థాయిలో కొత్త గరిష్ఠాన్ని తాకింది.కాలవ్యవధి నివేదించిన షేరు పెరుగుదల, రాబడి

ఒక నెలలో సుమారు 28%, ఆరు నెలల్లో 289% కంటే ఎక్కువ, అదే ఒక సంవత్సరంలో 650% కంటే ఎక్కువ, రెండు సంవత్సరాలలో సుమారు 2,121%, మూడు సంవత్సరాలలో సుమారు 8,605%, ఐదు సంవత్సరాలలో సుమారు 15,301% శాతం పెరుగుదల నమోదైనట్లు కంపెనీ నివేదికలు చెబుతున్నాయి. కండోమ్‌లు, ఇతర వ్యక్తిగత ఆరోగ్య ఉత్పత్తులను తయారు చేసే కుపిడ్ లిమిటెడ్ షేరు గత పదేళ్లలో అందించిన భారీ రాబడితో ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షించింది. అయితే, గతంలో వచ్చిన లాభాలు భవిష్యత్తులోనూ వస్తాయని చెప్పలేం. పెట్టుబడి పెట్టే ముందు పూర్తి వివరాలను పరిశీలించి, అవసరమైతే ఆర్థిక సలహాదారుని సంప్రదించాలి.బోనస్ షేర్లను ఎప్పుడు, ఎక్కడ ఇచ్చారు?

ఈ కంపెనీ తన వాటాదారులను చాలా సంతోషపెట్టింది. ఈ కంపెనీ మార్చి 2026లో ఒక షేరుకు 4 (1:4) బోనస్ షేర్లను ఇచ్చింది. అంతకుముందు, 2024లో 1:1 నిష్పత్తిలో, 2018లో 5:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ఇచ్చారు.

రూ.20 వేలలోపే పెట్టుబడి.. ఇంటి నుంచే 5 బిజినెస్‌లు..



బిజినెస్ ప్రారంభించాలంటే లక్షల రూపాయలు అవసరమని చాలామంది భావిస్తారు. కానీ తక్కువ పెట్టుబడితో కూడా కొన్ని చిన్న వ్యాపారాలను ఇంటి నుంచే ప్రారంభించవచ్చు. ముఖ్యంగా డిజిటల్ మార్కెటింగ్, ఫుడ్, గిఫ్టింగ్, రీసెల్లింగ్ వంటి రంగాల్లో తక్కువ పెట్టుబడితో అవకాశాలు ఉన్నాయి. రూ.10 వేల నుంచి రూ.20 వేల బడ్జెట్‌తో ప్రారంభించగల ఐదు బిజినెస్ ఐడియాలు ఇవి.1. కస్టమైజ్డ్ గిఫ్టింగ్, ప్రింటింగ్ బిజినెస్

బర్త్‌డేలు, వివాహాలు, యానివర్సరీలు, పండుగలు, కార్పొరేట్ ఈవెంట్స్ సందర్భంగా కస్టమైజ్డ్ గిఫ్ట్‌కు డిమాండ్ ఉంటుంది. మగ్స్, టీ-షర్ట్స్, కుషన్స్, కీచైన్లు వంటి వస్తువులపై పేర్లు, ఫొటోలు లేదా ప్రత్యేక సందేశాలను ప్రింట్ చేసి విక్రయించవచ్చు. ఈ బిజినెస్‌ను ప్రారంభించడానికి సుమారు రూ.12 వేల నుంచి రూ.18 వేల వరకు పెట్టుబడి అవసరం కావచ్చు. ఉదాహరణకు రూ.80-100 వరకు తయారీ ఖర్చయ్యే కస్టమైజ్డ్ మగ్‌ను మార్కెట్‌లో రూ.250-350 వరకు విక్రయించే అవకాశం ఉంటుంది. అయితే వాస్తవ లాభం ముడిసరుకు, మార్కెటింగ్, ఆర్డర్ల సంఖ్యపై ఆధారపడి ఉంటుంది.ఉద్యోగులు, విద్యార్థులు, బిజీగా ఉండే కుటుంబాల్లో ఇంటి వంటలకు డిమాండ్ ఉంటుంది. అందుకే ఇంటి నుంచే రెడీ-టు-కుక్ లేదా ఫ్రోజెన్ ఫుడ్ తయారు చేసి విక్రయించే అవకాశం ఉంది. పరాటా బేస్, థేప్లా, అల్లం-వెల్లుల్లి పేస్ట్, సమోసాలు, కబాబ్‌లు, ఇంట్లో తయారు చేసిన మసాలాలు వంటి ఉత్పత్తులను తయారు చేయవచ్చు. ప్రారంభ పెట్టుబడి సుమారు రూ.8 వేల నుంచి రూ.15 వేల వరకు ఉండవచ్చని కథనం పేర్కొంటోంది. ప్యాకేజింగ్, సీలింగ్ మెషిన్, ముడి పదార్థాలు వంటి వాటికి ఖర్చు అవుతుంది. ముందుగా 20-30 మంది రెగ్యులర్ కస్టమర్లను సంపాదించుకోవడం ద్వారా వ్యాపారాన్ని క్రమంగా పెంచుకోవచ్చు. గమనిక: ఆహార వ్యాపారం ప్రారంభించేటప్పుడు స్థానిక నిబంధనలు, అవసరమైన లైసెన్సులు, పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి.

కోహ్లీ నుంచి సచిన్ వరకు.. వన్డేల్లో వేగంగా 9,000 పరుగులు చేసిన టాప్-5 బ్యాటర్లు వీళ్లే



: వన్డే క్రికెట్ చరిత్రలో 9,000 పరుగుల మైలురాయిని చేరుకోవడం ఏ బ్యాటర్‌కైనా ఎంతో ప్రతిష్టాత్మకం. తక్కువ ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత సాధించడం వారి స్థిరమైన ప్రదర్శనకు నిదర్శనం. ఈ జాబితాలో భారత క్రీడాకారులు తమ ఆధిపత్యాన్ని స్పష్టంగా చాటుకున్నారు. ప్రపంచంలోని టాప్-5 ఫాస్టెస్ట్ బ్యాటర్లలో ఏకంగా నలుగురు టీమిండియా దిగ్గజాలే ఉండటం భారత క్రికెట్ రికార్డుల ప్రాముఖ్యతను స్పష్టం చేస్తోంది.విరాట్ కోహ్లీ -- 194 ఇన్నింగ్స్‌లుభారత రన్ మెషిన్ విరాట్ కోహ్లీ వన్డేల్లో అత్యంత వేగంగా 9,000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఈ మైలురాయిని చేరుకోవడానికి కోహ్లీకి కేవలం 202 మ్యాచ్‌లు, 194 ఇన్నింగ్స్‌లు మాత్రమే పట్యాయి. నిలకడైన బ్యాటింగ్ తీరు, గొప్ప ఛేజింగ్ స్కిల్స్‌తో విరాట్ ఈ ఆల్-టైమ్ రికార్డులో మొదటి స్థానంలో నిలిచి తన అగ్రస్థానాన్ని కాపాడుకుంటున్నాడు.

ంసకర బ్యాటర్ ఏబీ డివిలియర్స్ ఈ జాబితాలో రెండో స్థానంలో నిలిచాడు. మైదానం నలుమూలలా వినూత్న షాట్లతో విరుచుకుపడే డివిలియర్స్ 214 మ్యాచ్‌లలో 205 ఇన్నింగ్స్‌లు ఆడి 9,000 పరుగుల మార్కును దాటాడు. తన వేగవంతమైన బ్యాటింగ్ శైలితో ఎన్నో మ్యాచ్‌ల్లో సౌతాఫ్రికాకు ఒంటిచేత్తో విజయాలు అందించిన ఘనత ఇతనికి ఉంది

రోహిత్ శర్మ -- 217 ఇన్నింగ్స్‌లుటీమిండియా స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ (హిట్‌మ్యాన్) ఈ రికార్డు జాబితాలో మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. రోహిత్ 224 మ్యాచ్‌లలో 217 ఇన్నింగ్స్‌లు తీసుకుని ఈ మైలురాయిని అధిగమించాడు. వన్డేల్లో మూడు ద్విశతకాలు సాధించిన ఏకైక క్రీడాకారుడిగా రోహిత్ శర్మ క్రీడా ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు పొందారు.సౌరవ్ గంగూలీ, సచిన్ టెండూల్కర్మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ 236 మ్యాచ్‌లలో 228 ఇన్నింగ్స్‌లు ఆడి నాలుగో స్థానంలో

వెస్టిండీస్ సిరీస్ గెలిచినా ఆనందం లేదు.



: భారత్-వెస్టిండీస్ వన్డే సిరీస్‌ను టీమిండియా 2-1తో గెలుచుకుంది. కానీ చివరి మ్యాచ్‌లో వచ్చిన ఓటమి భారత జట్టు లోపాలను బయటపెట్టింది. ముఖ్యంగా బౌలింగ్‌లో చివరి ఓవర్ల ప్రణాళిక, ఫీల్డింగ్ విషయంలో మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్వయంగా చెప్పాడు. 2027 వన్డే ప్రపంచకప్‌కు ఇంకా సమయం ఉన్నప్పటికీ.. ఈ లోపాలను సరిచేసుకోవడం చాలా ముఖ్యమని గిల్ అభిప్రాయపడ్డాడు. వెస్టిండీస్‌తో జరిగిన మూడు వన్డేల్లో భారత బ్యాటింగ్ విభాగం మంచి ప్రదర్శన ఇచ్చింది. కానీ బౌలింగ్, ఫీల్డింగ్‌లో మాత్రం కొన్ని సమస్యలు స్పష్టంగా కనిపించాయి. ముఖ్యంగా చివరి రెండు మ్యాచ్‌ల్లో వెస్టిండీస్ భారీ స్కోర్లు చేసింది. గువాహటిలో 405 పరుగులు చేసిన కరీబియన్ జట్టు.. మూడో వన్డేలో 352 పరుగుల లక్ష్యాన్ని కూడా ఛేదించి ంది. దీంతో భారత బౌలింగ్‌పై ప్రశ్నలు మొదలయ్యాయి. మూడో వన్డే తర్వాత గిల్ మాట్లాడుతూ.. చివరి ఓవర్లలో దాడి చేయాలా, ప్రొటెక్టివ్ గా బౌలింగ్ చేయాలా అన్న విషయంలో కొన్ని సందర్భాల్లో స్పష్టత లేకపోయిందని చెప్పాడు. ప్రత్యర్థి జట్టు ఐదు లేదా ఆరు వికెట్లు కోల్పోయినప్పుడు ఫీల్డ్ ఎలా సెట్ చేయాలన్న విషయంలో కూడా మరింత స్పష్టమైన ప్రణాళిక అవసరమని పేర్కొన్నాడు. ప్రపంచకప్ లాంటి పెద్ద టోర్నీలో ఇలాంటి చిన్న తప్పులు కూడా మ్యాచ్ ఫలితాన్ని మార్చే అవకాశం ఉంది.భారత జట్టు ఫీల్డింగ్ కూడా ఆశించిన స్థాయిలో లేదని గిల్ స్పష్టం చేశాడు. సిరీస్‌లో పలుమార్లు క్యాచ్‌లు జారవిడిచిన భారత ఆటగాళ్లు ప్రత్యర్థికి అదనపు అవకాశాలు ఇచ్చారు. గిల్ చెప్పిన లెక్కల ప్రకారం సిరీస్ మొత్తంలో సుమారు ఆరు నుంచి ఏడు క్యాచ్‌లు చేజారాయి. ప్రపంచకప్‌కు వెళ్లే ముందు ఫీల్డింగ్‌ను అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని భారత కెప్టెన్ పేర్కొన్నాడు.న్యూచండీగఢ్‌లో జరిగిన మూడో వన్డేలో భారత్ మొదట బ్యాటింగ్ చేసి 50 ఓవర్లలో 7 వికెట్లకు 351 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ అజేయంగా 129 పరుగులు చేయగా.. రోహిత్ శర్మ 92 పరుగులతో రాణించాడు. 352 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్‌కు కెప్టెన్ షాయ్ హోప్ అద్భుతమైన అజేయ 162 పరుగులతో విజయాన్ని అందించాడు. 48.2 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. వన్డేల్లో వెస్టిండీస్‌కు ఇదే అత్యధిక విజయవంతమైన ఛేజ్‌గా నిలిచింది..వెస్టిండీస్ సిరీస్‌లో భారత్ పలువురు యంగ్ ప్లేయర్లకు అవకాశాలు ఇచ్చింది. జస్ప్రీత్ బుమ్రా ఏషియన్ గేమ్స్‌లో ఉండటంతో పాటు హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ సమస్యల కారణంగా అందుబాటులో లేకపోవడంతో బౌలింగ్ విభాగంలో కొత్త కాంబినేషన్లను టెస్ట్ చేశారు. అన్షుల్ కాంబోజ్, గుర్నూర్ బ్రార్, నమన్ ధీర్, ఆకిబ్ నబీ వంటి

అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ సేల్స్‌లో ఆఫర్లు చూసి మోసపోవద్దు.




ప్రతి సంవత్సరం మాదిరిగానే.. ఈ సంవత్సరం కూడా ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫారమ్‌లు భారీ సేల్స్‌తో వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. అక్టోబర్ 8 నుండి ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్, అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్స్ ప్రారంభమయ్యాయి. అలాగే మింత్రా, మీషో వంటి ఇతర ప్లాట్‌ఫారమ్‌లలో కూడా ప్రత్యేక సేల్స్ ప్రారంభమయ్యాయి. గత సంవత్సరం అన్ని ప్లాట్‌ఫారమ్‌లు కలిపి 1.2 లక్షల కోట్ల వ్యాపారం చేయగా.. ఈ సంవత్సరం ఇది 1.5 లక్షల కోట్ల మార్కును చేరుకుంటుందని అంచనాలు ఉన్నాయి. ఈ భారీ వ్యాపారం వెనుక వినియోగదారులకు నిజమైన ప్రయోజనాలు ఉన్నాయా.. లేదా అనేది ఒక ముఖ్యమైన ప్రశ్న. సేల్స్ సమయంలో అమెజాన్ లేదా ఫ్లిప్‌కార్ట్ వెబ్‌సైట్‌లను తెరిస్తే.. ఫోన్‌లపై 40 శాతం, హోమ్ అప్లయెన్సెస్, టీవీలపై 65 శాతం, టాయ్స్‌పై 80 శాతం వరకు ఆఫర్లు కనిపిస్తాయి. అయితే ఈ ఆఫర్లన్నీ నిజమైనవి కావు. వీటిలో కొన్ని జెన్యూన్ ఆఫర్లు ఉండగా.. చాలా వరకు నకిలీ ఆఫర్లు ఉంటాయి. ఈ నకిలీ ఆఫర్ల పట్ల వినియోగదారులు చాలా జాగ్రత్తగా ఉండాలి.ఈ మాయలో పడొద్దు.కొన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు సేల్స్‌కు 3 నుంచి 4 రోజుల ముందు ప్రోడక్టుల రెగ్యులర్ ధరలను 30 శాతం నుండి 40 శాతం వరకు పెంచుతాయి. ఆ తర్వాత సేల్ సమయంలో ఆ పెంచిన ధరను కొట్టేసి.. 30 శాతం డిస్కౌంట్ అని ప్రకటించి అసలు రెగ్యులర్ ధరకే వస్తువులను విక్రయిస్తాయి. ఉదాహరణకు ఒక ప్రోడక్ట్ రెగ్యులర్ ధర రూ.10 వేలుగా ఉంటే.. సేల్స్‌కు ముందు దాన్ని రూ.13 వేలకు పెంచుతారు. సేల్ స్టార్ట్ అయిన తర్వాత రూ.10 వేలకు అమ్ముతారు. వినియోగదారులు 23 శాతం తగ్గిందని భావించి కొనుగోలు చేస్తారు. కానీ వాస్తవానికి రెగ్యులర్ ధరకే కొంటున్నారని వినియోగదారులు గమనించరు. ఒకవేళ కార్డ్ ఆఫర్లు ఉంటే.. అప్పుడు కొంత బెనిఫిట్ పొందవచ్చు. ఈ సేల్స్ టైమ్‌లో చాలా మంది చేసే మరో తప్పు "ఇంపల్స్ బయింగ్". అంటే అవసరం లేని వస్తువులను కేవలం ఆఫర్లను చూసి కొనుగోలు చేయడం. ఒక వ్యక్తికి ఇప్పటికే ఐఫోన్ ఉన్నప్పటికీ.. సేల్స్‌లో రూ.80 వేల ఐఫోన్ రూ.65,000కి లభిస్తుందని చెప్పి కొనుగోలు చేస్తుంటారు.




బిగ్ బాస్ వల్ల నాపై నీచంగా కామెంట్స్ చేశారు

ఒకప్పుడు తన అందచందాలతో పాటు అభినయంతోనూ ప్రేక్షకులను ఆకట్టుకున్న నటి నమిత గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. దక్షిణాది సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ అందాల తార.. తెలుగుతో పాటు తమిళ సినిమాల్లోనూ నటించి అభిమానులను సంపాదించుకుంది. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటూ కుటుంబ జీవితానికి ప్రాధాన్యత ఇస్తున్న నమితకు సంబంధించిన పాత ఇంటర్వ్యూ వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా తమిళ బిగ్ బాస్ షోలో తన అనుభవాలు, సోషల్ మీడియాలో ఎదురైన వ్యక్తిగత దూషణల గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.తమిళ బిగ్ బాస్ రియాలిటీ షోలో పాల్గొన్న నమిత.. ఆ కార్యక్రమంలో పోటీదారులు ఎలా వ్యవహరిస్తారనే విషయంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. బిగ్ బాస్ హౌస్‌లో ఉన్నవారికి ప్రధానంగా రెండు మార్గాలు ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఒకటి తమ నిజమైన వ్యక్తిత్వాన్ని బయటపెడుతూ సహజంగా ఉండటం. అయితే అలా ఉన్నప్పుడు విమర్శలు, అవమానాలు, అపార్థాలు ఎదుర్కోవాల్సి రావచ్చని తెలిపారు. మరోవైపు, ప్రేక్షకుల అభిరుచిని అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా వ్యవహరించడం రెండో మార్గమని వివరించారు.తమిళ బిగ్ బాస్ రియాలిటీ షోలో పాల్గొన్న నమిత.. ఆ కార్యక్రమంలో పోటీదారులు ఎలా వ్యవహరిస్తారనే విషయంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. బిగ్ బాస్ హౌస్‌లో ఉన్నవారికి ప్రధానంగా రెండు మార్గాలు ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఒకటి తమ నిజమైన వ్యక్తిత్వాన్ని బయటపెడుతూ సహజంగా ఉండటం. అయితే అలా ఉన్నప్పుడు విమర్శలు, అవమానాలు, అపార్థాలు ఎదుర్కోవాల్సి రావచ్చని తెలిపారు. మరోవైపు, ప్రేక్షకుల అభిరుచిని అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా వ్యవహరించడం రెండో మార్గమని వివరించారు.మూడు నెలల పాటు ప్రేక్షకులను ఆకట్టుకునేలా ప్రవర్తించడం, అవసరమైన సందర్భాల్లో భావోద్వేగాలను ప్రదర్శించడం ద్వారా వారి సానుభూతిని పొందవచ్చని పేర్కొన్నారు. కొందరు ఏడుస్తూ ప్రేక్షకులకు దగ్గరవ్వడానికి ప్రయత్నిస్తే, మరికొందరు తమ డ్యాన్స్‌తో ఆకట్టుకోవచ్చని అభిప్రాయపడ్డారు. అయితే నిజాయితీగా ఉంటూ తమ సహజ స్వభావంతో వ్యవహరించే వారిని అందరూ అర్థం

తెలుగులో టాప్ హీరోయిన్.. స్వామిజీ చెప్పాడని పెళ్లి చేసుకుంది.





తెలుగు చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగొందిన నటీమణుల్లో మాధవి కూడా ఒకరు. తన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె.. అగ్ర హీరోల సరసన ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవి నటించిన 'ఖైదీ' సినిమాలో ఆమె పోషించిన పాత్ర, 'రగులుతోంది మొగలిపొద' పాట అప్పట్లో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక 'మాతృదేవోభవ' సినిమాలో ఆమె కనబరిచిన నటన ఇప్పటికీ సినీ అభిమానుల మనసుల్లో చెరగని ముద్ర వేసింది. అయితే కెరీర్ మంచి ఊపులో ఉన్న సమయంలోనే సినిమాలకు దూరమైన మాధవి.. ఇప్పుడు కుటుంబంతో కలిసి విదేశాల్లో ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. అసలు ఆమె సినీ ప్రయాణం ఎలా మొదలైంది? స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన ఆమె సినిమాలకు ఎందుకు దూరమయ్యారు? రవీంద్రభారతిలో ఆమె ఇచ్చిన నాట్య ప్రదర్శనను చూసిన దర్శకుడు దాసరి నారాయణరావు.. ఆమె ప్రతిభకు ముగ్ధులై సినిమాల్లో నటించే అవకాశం ఇచ్చారని చెబుతారు.మొదట్లో ఒకే సినిమా చేసి తిరిగి తన సాధారణ జీవితానికి వెళ్లిపోవాలని భావించిన మాధవి.. తల్లిదండ్రుల అంగీకారంతో 'తూర్పు పడమర' చిత్రంలో నటించారు. ఈ సినిమా ద్వారానే ఆమె తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. అప్పటివరకు కనకవిజయలక్ష్మిగా ఉన్న ఆమె పేరును దర్శకుడు దాసరి నారాయణరావు మాధవిగా మార్చారు. ఆ తర్వాత ఈ పేరు తెలుగు సినీ పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. తొలి సినిమాతోనే నటిగా గుర్తింపు తెచ్చుకున్న మాధవికి ఆ తర్వాత వరుసగా అవకాశాలు వచ్చాయి.

రవీంద్రభారతిలో ఆమె ఇచ్చిన నాట్య ప్రదర్శనను చూసిన దర్శకుడు దాసరి నారాయణరావు.. ఆమె ప్రతిభకు ముగ్ధులై సినిమాల్లో నటించే అవకాశం ఇచ్చారని చెబుతారు.మొదట్లో ఒకే సినిమా చేసి తిరిగి తన సాధారణ జీవితానికి వెళ్లిపోవాలని భావించిన మాధవి.. తల్లిదండ్రుల అంగీకారంతో 'తూర్పు పడమర' చిత్రంలో నటించారు. ఈ సినిమా

: వెంకటేశ్, ఐశ్వర్య రాయ్ కాంబోలో మిస్సైన సినిమా అదే..



టాలీవుడ్ పరిశ్రమలో లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్లతో ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్లు అందించిన ప్రముఖ దర్శకుడు జయంత్ సి. పరాన్జీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. విక్టరీ వెంకటేష్ హీరోగా తెరకెక్కిన 'ప్రేమించుకుందాం రా' చిత్రంతో దర్శకుడిగా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఆయన, మొదటి సినిమాతోనే ఇండస్ట్రీ హిట్ కొట్టారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన, తన సినిమా కెరీర్ ప్రారంభ రోజులకు సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలను, ముఖ్యంగా గ్లోబల్ బ్యూటీ ఐశ్వర్య రాయ్ కి సంబంధించిన ఒక షాకింగ్ నిజం బయటపెట్టారు. 'ప్రేమించుకుందాం రా' సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం మొదట బాలీవుడ్ అగ్రరాజ్యం అందాల తార ఐశ్వర్య రాయ్‌ను సంప్రదించినట్లు జయంత్ సి. పరాన్జీ వెల్లడించారు. అయితే ఆ సమయంలో ఐశ్వర్య రాయ్ టాలీవుడ్‌కు లేదా అప్పటికి పెద్దగా పరిచయం లేని కొత్త నటి కావడంతో పాటు, ఆ పాత్రకు ఆమె అప్పటికి సరిగ్గా సరిపోరని భావించారట. అంతేకాకుండా ఆమె అప్పటికీ ఇంకా స్టార్ హీరోయిన్‌గా స్థిరపడకపోవడం, సినిమా కథకు అనుగుణంగా ఒక ప్రసిద్ధ లేదా సరికొత్త ముఖం కావాల్సి రావడంతో ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పంచుకున్నారు.ఆ తర్వాతే ఈ చిత్రంలో హీరోయిన్‌గా అంజలా జవేరిని ఎంపిక చేసినట్లు జయంత్ తెలిపారు. వికటేష్ సరసన అంజలా జవేరి నటన, వారిద్దరి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ సినిమా విజయంలో కీలక పాత్ర పోషించాయి. రాయలసీమ నేపథ్యంలో సాగే ఈ ప్రేమకథ బాక్సాఫీస్ వద్ద సృష్టించిన సంచలనం గురించి అందరికీ తెలిసిందే. జయంత్ సి. పరాన్జీ కేవలం ఒక్క చిత్రంతోనే ఆగిపోకుండా టాలీవుడ్‌లోకి బాలీవుడ్ , ఇతర భాషల నుంచి ఎంతో మంది అందాల తారలను తెలుగు తెరకు పరిచయం చేసిన ఘనతను దక్కించుకున్నారు. ప్రీతి జింటా, సోనాలి బింద్రే, బిపాసా బసు, లీసా రే వంటి ప్రముఖులను తెలుగు చలనచిత్ర పరిశ్రమకు పరిచయం చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. టాలీవుడ్ స్టార్ హీరోలైన వెంకటేష్, చిరంజీవి, నాగార్జున, మహేష్ బాబు, పవన్ కళ్యాణ్

'ప్రేమలు' సినిమాకు జస్ట్ రూ.8 లక్షలే..



మలయాళం హీరోయిన్ మమితా బైజు ప్రస్తుతం దక్షిణాది సినీ పరిశ్రమలో స్టార్ నటిగా కొనసాగుతోంది. ఇప్పుడు ఆమె ఏది ముట్టుకున్నా బంగారంగా మారుతోంది. వరుసగా సినిమాలు చేస్తూ బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంటోంది. ఇక్కడ గమనించాల్సిన విషయమేమిటంటే.. మమితా బైజు చిత్ర పరిశ్రమలోకి వచ్చి దాదాపు 10 సంవత్సరాలు అయింది. అయితే రెండు సంవత్సరాల క్రితం విడుదలైన 'ప్రేమలు' సినిమా తో మమితా బైజు పేరు మార్మోగిపోయింది. ఆ తర్వాత కేవలం రెండు సంవత్సరాలలోనే, మమితా దక్షిణ భారతదేశంలో ఒక స్టార్ నటిగా ఎదిగింది. డిమాండ్, క్రేజ్ కు తగ్గట్టుగానే ఆమె పారితోషికం కూడా కేవలం రెండు సంవత్సరాలలో సుమారు 50 రెట్లు పెరిగింది. 2024లో విడుదలైన 'ప్రేమలు' సినిమాకు కేవలం 8 లక్షల రూపాయల పారితోషికం తీసుకున్న మమిత, ఇప్పుడు ఒక్కో సినిమాకు మూడు నుంచి నాలుగు కోట్ల రూపాయలు పారితోషికంగా అందుకుంటున్నారు. కేవలం రెండేళ్లలోనే ఆమె పారితోషికం గణనీయంగా పెరిగింది. ఇప్పటికీ ఆమె చేతిలో అనేక సినిమాలు ఉన్నాయి. మలయాళంలో అత్యధిక పారితోషికం తీసుకునే నటి కూడా మమిత బైజునే.కేరళలోని కోట్టాగకు చెందిన మమిత, 2017లో విడుదలైన 'సర్వోపరి పాలక్కారన్' చిత్రంతో సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. కెరీర్ ప్రారంభంలో ఆమె పలు సినిమాల్లో చిన్న పాత్రలు సహాయక నటి పాత్రలు చేసింది. మమిత నటించిన కో-కో', 'దక్షిణ' చిత్రాలు సూపర్ హిట్ గా నిలిచినప్పటికీ ఆమెకు పెద్దగా గుర్తింపు రాలేదు. అయితే 2024లో విడుదలైన రొమాంటిక్ సినిమా 'ప్రేమలు'తో మమితా బైజు కెరీర్‌లో ఒక పెద్ద మలుపు వచ్చింది. ఈ సినిమాలో ఆమె 'రేణు' పాత్ర పోషించి యువత హృదయాలను గెలుచుకుంది. చాలా తక్కువ బడ్జెట్‌తో నిర్మించి, ప్రపంచవ్యాప్తంగా బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ సినిమా తర్వాత ఆమె తలరాత మారిపోయింది. 'ప్రేమలు' సినిమా తర్వాత మమితకు వరుసగా పెద్ద సినిమా అవకాశాలు వచ్చాయి. మమిత వరుసగా నాలుగు సూపర్ హిట్ చిత్రాలను అందించింది.

బిగ్ బాస్ ఇంట్లో టెన్షన్.. ఆమె బ్యాక్ బిచ్చింగ్ స్టార్.. అతను కన్నింగ్



బిగ్ బాస్ ఇంట్లో మూడో వారం కెప్టెన్సీ కంటెండర్ టాస్కులు ఆసక్తికరంగా సాగుతున్నాయి. కంటెస్టెంట్ల మధ్య పోటీ, గొడవలు, భావోద్వేగాలు ఒకవైపు కొనసాగుతుండగా.. మరోవైపు ఇంటి సభ్యుల ఆటతీరుపై బయట ప్రేక్షకుల్లో ఉన్న అభిప్రాయాలను బిగ్ బాస్ స్క్రీన్‌పై చూపించడం హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా షాలినీ, రాం ప్రసాద్, త్రిగుణ్, వర్షిణి, సుధీర్‌లపై వచ్చిన కామెంట్లు ఇంట్లో చర్చకు దారితీశాయి. కెప్టెన్సీ కంటెండర్ టాస్కుల్లో భాగంగా రెండు బజర్‌లను ముందుగా ఎవరు టచ్ చేశారనే దానిపై నరేష్, వంశీ మధ్య వివాదం తలెత్తింది. ఈ విషయాన్ని తేల్చే బాధ్యత త్రిగుణ్‌పై పడింది. మొదట నరేష్ ముందుగా బజర్ పట్టుకున్నాడని చెప్పిన త్రిగుణ్.. ఆ తర్వాత తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. చివరకు వంశీనే ముందుగా బజర్ టచ్ చేశాడని ప్రకటించాడు. ఒకవేళ తన నిర్ణయం తప్పయితే దానికి తానే బాధ్యత వహించి పనిష్మెంట్ తీసుకుంటానని త్రిగుణ్ చెప్పడం ఆసక్తికరంగా మారింది.

మరో టాస్క్‌లో వంశీ, ఝాన్సీ పోటీ పడగా.. ఝాన్సీ విజయం సాధించింది. దీంతో ఆమెకు కెప్టెన్సీ కంటెండర్‌గా నిలిచే అవకాశం రావడంతో పాటు ఫ్యామిలీ ఫోటోను పొందే ఛాన్స్ కూడా దక్కింది. అయితే తనకు లభించిన ఆప్షన్స్‌లో నరేష్‌కు సంబంధించిన లెటర్‌ను ఎంచుకున్న ఝాన్సీ.. దాన్ని ముక్కలు చేయడంతో నరేష్‌కు టెన్షన్ మొదలైంది. తర్వాత కంటెస్టెంట్లకు కాస్త రిలీఫ్ ఇచ్చేలా గార్డెన్ ఏరియాలోకి బిగ్ బాస్ భారీగా ఫుడ్ పంపించాడు. ఇంటి సభ్యులంతా కలిసి ఫుడ్‌ను ఎంజాయ్ చేశారు. కానీ ఆ ఆనందం

మూడేళ్లు ఆ డైరెక్టర్ ఇంటి చుట్టూ తిరిగా.. నెలకు రూ.50 వేల జాబ్ కూడా వదిలేసా..



సినిమా రంగంలో సక్సెస్ సాధించిన ప్రతి దర్శకుడి వెనుకా ఒక ఆసక్తికరమైన ప్రయాణం ఉంటుంది. తెరపై కనిపించే పేరు, క్రేజ్ రావడానికి ముందు ఎన్నో అవమానాలు, ఎదురుచూపులు, రిజెక్షన్స్ ఎదుర్కొన్నవాళ్లు చాలామందే ఉన్నారు. అలాంటి కష్టాల నుంచి దర్శకుడిగా ఎదిగిన వారిలో శ్రీకాంత్ ఓదెల ఒకరు. దసరా, ది ప్యారడైజ్ వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన రోజులను తాజాగా ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. శ్రీకాంత్ ఓదెలకు చిన్నప్పటి నుంచే సినిమా అంటే ఆసక్తి. అయితే దర్శకుడిగా మారాలనే లక్ష్యంతో ఆయన వేసిన తొలి అడుగులు అంత సులభంగా సాగలేదు. ముఖ్యంగా తనకు ఎంతో ఇష్టమైన దర్శకుడు సుకుమార్ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేయాలనే కోరికను నెరవేర్చుకోవడానికి చాలా కాలం ప్రయత్నించారట.ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో శేషు అనే లెక్చరర్ ద్వారా సుకుమార్‌తో పరిచయం ఏర్పడే అవకాశం లభించిందని శ్రీకాంత్ తెలిపారు. ఆ పరిచయాన్ని ఉపయోగించుకుని సుకుమార్ టీమ్‌లో చేరేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పట్లో అవకాశం దక్కలేదట. 'ఆర్య 2' తర్వాత అన్నపూర్ణ స్టూడియోలో సుకుమార్‌ను కలిసినట్లు శ్రీకాంత్ వెల్లడించారు. అప్పటి నుంచి ఆయన దగ్గర పనిచేయాలనే పట్టుదల మరింత పెరిగిందట. అవకాశం కోసం ఏకంగా మూడేళ్ల పాటు సుకుమార్ ఇంటి చుట్టూ తిరిగినట్లు చెప్పారు.రోజూ ఉదయం అపార్ట్‌మెంట్ దగ్గరకు వెళ్లి సుకుమార్‌ను

బిగ్ బాస్ ఇంట్లో టెన్షన్.. ఆమె బ్యాక్ బిచ్చింగ్ స్టార్.. అతను కన్నింగ్

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.